
# సంబరం



నరకం లాటి షెడ్డులోంచి–
రోడ్డు మీదకి చెట్టు కిందకి
వొచ్చేటప్పటికి–
నూకరాజుకి హాయిగా
అనిపించింది

వేడిలోంచి బయట పడిన –వాడికి
ఆ చెట్టు నీడ ఎంతో చల్లగా అనిపించింది
పనిలోంచి బయట పడిన – వాడికి
ప్రాణం తెరిపిన పడ్డట్టు విశ్రాంతిగా అనిపించింది

చెట్టు నీడన రోడ్డు వార జరుగుతున్న అల్లీకాయలాట వాడి కెంతో అందంగానూ ఆకర్షణీయంగానూ కనిపించింది

వాడు– ఆగిపోయాడు
ఆట వేపు చూడసాగాడు

రంగురంగుల గోళీలు గాజు గోళీలు అటూ యిటూ చిన్న ఎల్లల్లా చిందరవందరగా ఎరుగెడుతుంటే గునగునా దొర్లుతూంటే– వాడికి గొప్ప ఆనందమయింది

ఎప్పుడూ పెద్దవాళ్ల మద్యే ఉండేవాడికి ఆటాడుతున్న తన యీడు వారిని చూసేసరికి ఉత్సాహం పెల్లుబికింది ఆడుతున్న నలుగురూ ఎనిమిదీ – పదేళ్ల మధ్య వయసు కుర్రాళ్లే నూకరాజు వయసు తొమ్మిది ఐతే ఆ విషయం వాడెన్నడో మరిచి పోయాడు ఊహం పరిస్థితులూ మనుషులూ పాడిని – వాడి వయసుని గుర్తుంచుకో నివ్వకుండా వొచ్చాయి

ఇప్పుడు మాత్రం – తన వయసు వాళ్లు నలుగురూ ఆడుతున్న గోళీలాటను చూస్తూంటే

మబ్బుల లోంచి చందమామ లాగ వాడిలో బాల్యం బయట పడింది బాలస్వాభావతు క్రీడాసక్త తానాడడం లేక పోయినా ఆట చుస్తూనే వాడు అపరిమితానందం చెందసాగాడు

గోళీలాట చూస్తూ తనని తానే మరచిపోయాడు అంతవరకే అయితే బాద లేకపోను ఎందుకంటే వాడు తనని తానెప్పుడో మరచిపోయాడు

వాడు– అమ్మని మరిచి పోయాడు అమ్మమాట మరచి పోయాడు

ఉదయం – పనికి బయలు దేరుతూంటే
నూకరాజూ! ఎలిచింది కన్నమ్మ
ఏటమ్మా? ఆగి అడిగాడు
మరేటి నేదు ఇయాళ సంబరం మెల్లగా అంది
ఓహో!

సంబరం నాడేనా ఉప్పు సేపలు తినాలనుంది నువ్వు మరింత కష్టపడి పన్జేసి రాత్రి వారినే కాని ఎదుటి వారిని పట్టించుకునే వెసులుబాటు తక్కువేమో బీదరికం మనిషి స్వార్థాన్ని పెంచుతుందేమో

అలాగే అన్నాడు వాడు పెద్ద ఆరిందాలా
మరో నాలుగడుగులు వేశాడు రోడ్డు మీదకు వొచ్చాడు
నూకా!
ఏటయ్యా?

ఇయాళ సంబరం కదరా రేతిరికి ఎక్కువ సుక్కేసుకోవాల సంబరం చేసుకోవాల రోజులా రెండ్రూపాలు చాలవు ఐదేనా యివ్వాల ఎలా తెస్తావో మరి కష్టపడి ఎక్కువ పన్జెయ్

అలా అనడాని కప్పలస్వామికి సిగ్గెయ్యలేద పౌరుష మెయ్యలేదు ఎందుచేత నంటే కోరిక బద్ధకానికీ సిగ్గూ శరమూ ఉండవు

అప్పలస్వామి కయిదు పదుల వయసుంది అంతకుతగ్గ బలమూ ఉంది చీకటడిందో చీకులు తింటూ కల్లు తాగాలనే నియమమూ ఉంది

రొచ్చేటప్పుడు మర్రొండు రూకలు ఎక్కువ తేవాలి


తొమ్మిదేళ్ల కొడుక్కి అలా చెప్పడానికి– నలభై ఏళ్ల కన్నమ్మకి జాలెయ్యలేదు బాదెయ్యలేదు

కన్నమ్మకంతే ఓ సారి గుడ్లు తినాలనిపిస్తుంది మరోసారి పీతలు ఇంకోసారి నెత్తళ్లు ఆమెకు జిహ్వా చాపల్యం ఎక్కువ ఇష్టాలెక్కువ కన్నమ్మ నూకరాజుకి అమ్మ అయినా ఆమెకు తన యిష్టాలే కాని వాడి యిష్టాలూ కష్టాలూ జ్ఞాపకం రావు వొచ్చినా పటించుకోదు పేదరికంలో – ౹వరు

ఇఛ్ఛాపురపు రామచంద్రం

లేనిదల్లా – పనిచేసి సంపాదిద్దామనే బుద్ధే కోతికి కొబ్బరికాయ దొరికినట్లు అతనికి కొడుకు దొరికాడు ఆ కొడుక్కి పని దొరికింది అంతే

కష్టపడి కొడుకుని కన్నదెందుకు? ఇలా కాలుమీద కాలేసుకుని కల్లుతాగుతూ కూర్చుందామనే నాకేటి లోటు? కొడుకున్నాడు



అనడం మొదలు పెట్టాడు నూకరాజుని ఎనిమిదో యేటనే పనిలో చేర్పించిన దగ్గర్నుంచి పగలల్లా పన్జేసి రోజు కాలేద్రూపాయలు తెచ్చే కొడుక్కి పట్టుమని పదేళ్లయినా లేవే అని ఎన్నడూ ఆలోచించడు వాడికి మంచితిండీ చదువూ యివ్వాలన్న యోచనకి తావివ్వడు వాడి బాధ్యత తనే వహించాలి తప్ప తన బరువునీ వాడి భుజం మీద వేసే వయస్సు కొడుక్కి గాలేదింకా అని గుర్తించడు

నూకరాజుని పనిలో పెట్టడ మేమిటి తను స్వచ్ఛందంగా పని మానేశాడు కల్లుతాగడం చుట్ట కాల్చడం ఊరి మీద బలాదూరు తిరగడం – యివి మాత్రం తప్పకుండా చేస్తున్నాడు కొడుకు వయసెంతయితే ఏం? వాడెంత కష్టపడితే ఏం? వాడి భవిష్యత్తెంత భగ్నమయితే ఏం? వాడు రోజు కాలేద్రూ పాయలు తెచ్చి పోస్తున్నాడు రోజు గడిచిపోతూంది చాలు అనుకుంటాడు కృషితో నాస్తి దుర్భిక్షం వంటివి వాడికి తెలియవు తెలుసుకోడు

ఇయాళ నాకయిదివ్వాల మరిసిపోకు మళ్లీ జ్ఞాపకం చేశాడు విజానికది – వాడి బాధ్యతను పెంచడం

అలాగే అని తొందరగా నడవ సాగాడు నూకరాజు మనసులో లెక్కలు వేసుకుంటూ మజ్జాన్నం కూడు కింటికి రాకుండా పన్జేస్తే చురుగ్గా చేసుకుపోతే పర్లేదు అమ్మడిగినదీ అయ్యడిగిందీ యివ్వొచ్చు

సంబరమనికాబోలు – పని ఎక్కువగా ఉంది

అదనంగా ఐదు సంపాదించాలనే బాధ్యత లేకపోతే అయ్య చేతా అమ్మ చేతా దెబ్బలు తినాలన్న భయం

అవి చాలవన్నట్లు

నూకా చూశావ్‌గా ఎంత ఎనుందో! చురుగ్గా చెయ్యాలి నీదేవూచీ అని యజమాని కూడా పూచీ పెట్టేశాడు వాడి నెత్తిమీద ఆ పసివాడి గుండెల మీద

అదనపు సంపాదన మీద కాంక్ష యజమాని

అప్పగించిన పూచ బాధ్యత వయం

చకచక పని చేయిసాగాడు వాడికి కొలిమి వేడి తెలియడం లేదు అలసట తెలియడం లేదు కాలం గడవడం లేదు ఆకలి ... లేదు తెలుస్తున్న దొక్కటే పని యజమా అప్పుడప్పుడు వొచ్చి వాడి పని చూ పోతున్నాడు తృప్తిగా తల పంకిస్తు న్నాడు

నూకరాజు చేసే పనికి న్యాయంగా ఐతే రోజుకి కనీసం యిరవై యివ్వాలి పనికి తగిన ప్రతిఫలం అది కాని తొమ్మిదేళ్ల కూలివెధవ కంత యిచ్చేస్తే యింకేమన్నా ఉందా! వాడి వయసు కార్రేయ్యాపాతే ఎక్కువ, బాగా పన్జేసిన నాడు ఒకటో రెండో అదనంగా యివ్వడం లేదూ? అనుకునే ఆ యజమాని న్యాయం దయ వంటి వాటిని పట్టుకు వేలాడితే డబ్బులు కిట్టవన్న పాఠం నేర్చుకునే షెడు తెరిచాడు.

ఎక్కువ పనికి తక్కువ ప్రతిఫలం అలా దోచుకుందుకు ఎల్లలయితేనే సులభం పనిచేసే పరిసరాలకు బోలెడంత డబ్బు పెట్టి రక్షణ ఏర్పాట్లు చేయమని పిల్లలు అడగరు వాళ్లకి తెలియదు– తాము చేసే వొక్క పొరపాటు ప్రాణం తియ్యొచ్చునని ఆ యంత్రాలు కొంచెం ప్రమత్తతనయినా దారుణంగా శిక్షించి వొదులు తాయని

చిన్నవాళ్ళయితే– సమ్మెలు చెయ్యరు ఎదురు తిరగరు నోరు దురదేస్తే మాతులు కూడా తిట్టొచ్చు అయినా పెద్దవాళ్లలాకాకుండా పడుంటారు కొట్టినా ఫరవాలేదు బాలకార్మికులకి వర్తించే చట్టాలా? అన్ని చట్టాలలాగేఅవీ కాగితాలలోనే కార్మికుల వరకూ రావు తనవంటివారు రానివ్వరు కనుక బాలకార్మికుల నైతేఎంతయినాదోచుకోవచ్చు అని ఆలోచించి ఎక్కువ మందిఎల్లలని పనిలో పెట్టుకుని ఎక్కువ లాభాలుపోగేసుకునే ఆ యజమానికి– ఎల్లల శ్రమ శక్తిని దోచుకోవడమే తప్ప వారిపట్ల జాలీ దయాచూపించడం ఎలా తెలుస్తుంది?

ఒకప్పుడు – అత్యధికంగా దోచుకో బడినది స్త్రీ కావొచ్చుకానీ యిప్పుడు దారుణంగా దోచుకోబడుతున్నది బాల కార్మికులే ఆ పసిఎల్లలకు అమాయకంగా తమ లేత కండలను కరిగించి యజమానికి అధికలాభాలు పోగెయ్యడం తప్ప యింకేమీ తెలియదు తెలిసే అవకాశమూ లేదు

ఒరేయ్ నూకరాజూ! పోయి టీపట్టుకురా కేకేశాడు యజమాని అదీ వాడిడ్యూటీయే చేస్తున్న పని ఆపి బయలుదేరాడునూకరాజు

టీ కొట్టు దగ్గరలో లేదు రెండు రోడ్లు దాటాలి వాడు నడవసాగాడు నాలుగు గంటలయిన ఎండతీవ్రంగానే ఉంది


ఆ చెట్టు దగ్గరకి వొచ్చే సరికి


చెమటలు పట్టిన ఆ వొంటికి చల్లగా తగులుతూగాలి హాయిగా నీడ అంతకంటే ఆకర్షిస్తూగోళీలాట ఆడుతున్న వాడీడు ఎల్లలు

ఆట– పెద్దలనేఎల్లలని చేసి వొదలగలదు

ఈడు– యీడునిఆకర్షిస్తుంది ఆకట్టు కుంటుంది తన వయసు ఎల్లలనీ వాళ్లాడుతున్న గోళీలాటనీ చూస్తూ యజమానినీ అతను చెప్పిన పనినీ కూడావిస్మరించాడు వేలెడు లేని కుర్రాడు

గాలికి మబ్బులు తొలగినట్లు – అంత వరకూ వాడి మీద రుద్దబడిన పెద్దరికం ఎక్కడికో పారిపోయింది ఇంత వరకూ వాడి వయసు తొమ్మిదే అయినా యింటిని నడిపించే పెద్దరికం బలవంతంగా వాడి నెత్తిన రుద్దేసింది కన్నతల్లి తన కోసం కూడా సంపాదించమంటూ ఆ లేత భుజాలమీద బరువు మోపేసి పెద్ద వాడిని చేసి వొదిలాడు కన్నతండ్రి కూలిచ్చేటప్పుడు చిన్నవాడిగా చూసినా పనికి పెద్దని చేసేశాడు యజమాని ఇన్ని విధాలుగా యిందరి చేత వాడి




ఏపని నెరవేరాలన్నా, దానికి మానవ ప్రయత్నం, దైవబలం రెండూ అవసరమే. తలచిన పనిలో కృతార్థత్వం పొందాలంటే దానికి గట్టి ప్రయత్నం కావాలి. అలా ప్రయత్నిస్తే దైవం తోడ్పడుతుంది. తానూ ప్రయత్నించక "అదృష్టముంటే అదే జరుగుతుంది. లేకపోతే జరగదు"అని అనుకోవడం అవివేకం. ఒకవేళ తన ప్రయత్నం సఫలం కాకపోతే 'దైవం అనుకూలించలే'దని అనుకోవాలి. తన ప్రయత్నంలో లోపం లేదని కొంత తృప్తిఅయినా ఉంటుంది.

"యత్నేకృతే యదిన సిధ్యతికోఽత్ర దోషః"

అనే ఆర్యోక్తి సుప్రసిద్ధమే కదా !

అయితే -ఈ మానవబల, దైవబలాలలో ఏది గొప్పది ? అని పరిశీలిస్తే దైవబలమే గొప్పదని చెప్పవలసి ఉన్నది.

ప్రతిభావంతులు, సర్వసమర్థులు అయినవారు ఉద్యోగంకోసం ప్రయత్నించి, ఆ ప్రయత్నం విఫలమైనప్పుడు దైవం అనుకూలించలేదనే అనుకోవాలి. అనర్హులకు ఉన్నత పదవులు లభించడంకూడా దైవానుకూల్యం వల్లనే ! శతాబ్దాలపాటు శాశ్వతంగా ఉండగలవనే ధీమాతో అధిక వ్యయప్రయాసలకోర్చి మేలైన వస్తుసామగ్రిని ఉపయోగించి కట్టిన భవనాలు తుఫానులు, భూకంపాలు మున్నగువానివల్ల నేలమట్టం కావడం చూస్తున్నాము. దైవం వక్రిస్తే సర్వనాశనమవుతుంది. అనుకూలిస్తే అల్పులు కూడా అత్యున్నతస్థితిని అందుకుంటారు. ఈ విషయాన్నే క్రింది శ్లోకం తెలుపుతున్నది.

"అ రక్షితం తిష్ఠతి దైవరక్షితం
సురక్షితం దైవహతం వినశ్యతి,
జీవత్యనాథోఽపి వనే విసర్జితః
కృతప్రయత్నోఽపి గృహే వినశ్యతి"

ఏ రక్షణా లేనిదానినయినా దైవం రక్షిస్తుంది. గట్టిరక్షణ కలిగిఉన్నా దైవం అనుకూలించకపోతే నశిస్తుంది దిక్కులేక, అడవిలో విడువబడినవాడయినా దైవానుగ్రహంవల్లసుఖంగానే ఉంటాడు. సమస్త సౌకర్యాలూ కలిగిన ఇంటిలో ఉంటున్నా దైవం అనుకూలంగా లేకపోతే నశిస్తాడు- అని దీని అభిప్రాయం.

మానవ బలంకంటె దైవబలమే గొప్పది. అయినా నిరుత్సాహపడక యత్నించడం మన విధి.

- బులుసు వేంకటరమణయ్య

ప్రమేయమూ అంగీకారమూ లేకుండా పెద్దవాడు చేయబడిన నూకరాజు-

ఆటనీ పిల్లలనీ చూ... వాడి వయసుకి తగిన చిన్నవాడయి పోయాడు బాధ్యత బరువు పూచీ అన్నిటినీ విదిలించు కుని ఒక్కసారి వాడిలోని బాల్యం బయటపడింది

తానాడక పోయినా ఆటను చూస్తూనే అపరిమితానందం పొంద సాగాడు ఆట చూడటంలో మునిగి పోయాడు అలాగ తన వయసుకి సహజంగా మారడం నేరమని తెలియక ఆట చూడటంలో అన్నీ మరచి పోయాడు

లం కొడుకా పన్నేసి ఎక్కువ తెమ్మంటే యిక్కడ నాటకా లాడు తున్నావా! ఆట చూస్తున్నావా! చెంప ఛెళ్ళుమనిపించిం తిట్లతో తృప్తి చెందని కన్న తల్లి! నువ్విక్కడ కూకుంటే రేతిరి కుప్పుసేప ఎలాగొస్తయ్? తిట్టి కొట్టి తల్లి వెళ్ళి పోయిందో లేదో

"సోమరిపోతు నా కొడకా! పనిమాని గోళీలాట చూస్తూకూకున్నావా! ఇంక నువ్వేటి వృద్ధిలోకి వస్తావ్?

నూకరాజు వీపుమీద గుబీమని గుద్దులు, మనసు మీద తిట్లు

ఎళ్ళి పన్నేయ్ లేకపోతే రేతిరికి సంబరానికి కల్లు డబ్బులెలా? తండ్రి

"ఇక్కడ ఎచ్చావట్రా దొంగెదవా! నేచెప్పిన దేమిటి నువ్వు చేస్తున్న దేమిటి? టీ పట్టుకు రమ్మంటే ఆట చూస్తున్నావా? అక్కడ పనెవడు చేస్తాడ్రా నీ అమ్మ మొగుడు? చేతి కందిన చోటల్లా కొడుతూ తిట్లకి లంకించుకున్నాడు యజమాని

ఆ దెబ్బలకి నేలమీద పడి పోయాడు నూకరాజు ఏడుస్తూ

కన్నీటి పొరలలోంచే వాడికి- ఆడుకుంటున్న పిల్లలు కనిపిస్తున్నారు

వాళ్ళ ఆటని వాళ్ళ వయసుని చూస్తుంటే తనని తన పరిస్థితిని తలుచు కుంటూంటే

తొమ్మిదేళ్ళ నూకరాజుకి తానేం పోగొట్టుకున్నాడో ఎంత అమూల్యమైనది దోచుకోబడ్డాడో మొట్ట మొదటిసారిగా తెలిసి వొచ్చింది

ఆ పిల్లలలాగ తను ఆడుకోలేదు చాలా మంది పిల్లల లాగ తను మంచి బట్టలూ వేసుకోలేదు కాని వాడి బాధ నిజంగా అందుకు కానే కాదు ఆ మేరకి వాడు జీవితంతో రాజీపడి పోయాడు వాడని బాధిస్తున్న దొక్కటే తా నాడక పోయినా కనీసం వాళ్ళ ఆటని చూడడానికయినా నోచుకో లేదు! పీ

తొమ్మిదేళ్ళ నూకరాజు ఒక్కసారి తొంభైయ్యేళ్ళ వాడిలాగ- ఏడుపులోనే- నిట్టూర్చాడు ఏం బతుకిది ఎదవ బతుకు ఇంతకి మించిన దౌర్భాగ్యపు వ్యవస్థ యింకేదీ ఉండదేమో పసితనంలోనే- పండు ముసలి లాగ- జీవితం మీద విరక్తి చెందడం!

నూకరాజు నలా చేసి వొదిలిన దెవరు?

మధురమయినదీ మళ్ళీరానిదీ అమాయకమయినదీ అతి విలువైనదీ అయిన బాల్యాన్ని దోచుకుంటూ క్షణ క్షణమూ వాడి నెత్తిన పెద్దరికపు ముళ్ళ కిరీటాన్ని తగిలిస్తున్న తల్లి తండ్రి యజమాని చిన్న పిల్లలని కూడా పనిలోకి పంపకపోతే పేదలకు రోజ గడవని వ్యవస్థ

వాళ్ళ కెవరు చెబుతారు?పిల్లల కష్టాన్ని దోచుకోడం కంటె కూడా వాళ్ళ బంగారు బాల్యాన్ని దోచుకోడం మరింత అమానుషమని చిన్న పిల్లలని చిన్నతనంలోనే పెద్దవాళ్ళని చేసే అత్యంత ఘోరమని